శ్రీకృష్ణలీలాతరంగిణి

13495



శ్రీ కృష్ణ నీతిశతకము.

క॥ కృతినీకొసగితి కృష్ణా!
మతిమంతులు మెచ్చునట్లు మనుభ్రమా
కృష్ణా!
సతతంబిక్వధి కృష్ణా!
హితమతి దయయుంచుమహా
మంహేశ్వర కృష్ణా!

కర్త:
మోటుకూరి సీతారామయ్య

అభిప్రాయములు

గుంటూరుజిల్లా హెడ్డుక్వార్టర్సు డిప్యూటీకలెక్టరు దొరవారును, సంస్కృతాంధ్రాంగ్లేయభాషా విశారదులును నగు మహారాజరాజశ్రీ చిరుమామిళ్ల లక్ష్మీనారాయణ ప్రసాద్, బి. ఏ. వారు—

"భాషాపోషకు ప్రబంధాదికములతోఁ బాటు శతకములుగూడ నమూల్యాలంకారములు. ఈశతకములు భగవద్భక్తి ప్రధానములై, నీతిదాయకములై, పండితపామరులకు సైత మెంతయో యుపకరింపగలవు. ఈకవి యిదివరలో రచియించిన 'సీతారామవియోగము' అను నాటకము నేను బళ్లారిమండలమునందు ఆదోనియందున్న సమయమున నీకవి పంకఁగా జదువు భాగ్యము లభించినది. నేడీ కృష్ణశతకమును జదివితిని. సామాన్య బాలురకును, బాలికలకును, పామరులకును గూడ నీతిబోధకమగునట్లుఁ జక్కని మృదుశైలిని చిన్ని కందములు రచించి లోకమున కెంతయో మేలుచేసిన కవి శ్రమ మెంతయు శ్లాఘనీయము. ఈకవి కవిత్వశైలి సులభము. ఈకందములు ప్రస్తుత ప్రాపంచిక జనులునేర్చుకొనవలసిన యంశముల నెన్నియో సి జాటుచున్నది.

కవి యుత్సాహముతోఁ బాటుపడి యాంధ్రభాషాసేవా తత్పరుఁడై మఱికొన్ని గ్రంథములు వెలువరించినచోఁ బ్రౌఢుఁడై లోకోపకారియగుటయేగాక భాషోద్ధారణబద్ధులగు కవి పుంగవులలోనొకఁడని గణనగాంచుటకు సందియముండదు"

శ్రీ

కృష్ణనీతిశతకము.

ఉమాపతి విజయము, సీతారామవియోగము, రామచంద్ర శతకము, మొదలగు గ్రంథములు రచియించిన

మేటుకూరు సీతారామయ్యచే

రచియింపఁబడినది

మొదటికూర్పు ౧౦౦౦ ప్రతులు.

వాణీముద్రాక్షరశాల, బెజవాడ.

౧౯౨౩ సం॥

సర్వస్వామ్య సంకలితము. వెల రు ౦-౨-౦.

పీఠిక.

"శ్రీ కృష్ణ నీతిశతకము" గ్రంథకర్తవలన సంపూర్తిగా వింటిని. ఆంధ్రవాఙ్మయములో బాలురకును బాలికలకు నెక్కువగా నుపయోగపడు నీతిశతకము లరుదుగానున్నవి. మనశతకములు మూఁడు తెగలుగా విభజింపవచ్చును. అందు 'వేణుగోపాల' 'కవిచౌడప్ప' 'రామలింగేశ' 'సింహాద్రినరసింహ' శతకాదులా కాలపు పరిస్థితుల విమర్శించు సాంఘికశతకములు. 'దాశరథీ' 'కృష్ణ' 'జానకీపతీ' 'నారాయణ' 'నరసింహ' శతకాదులు కేవల భక్తి రసబోధకములు, 'సుమతి' 'కుమార' 'కుమారీ' 'భాస్కర' 'కాళహస్తిలింగ' శతకాదులు నీతిబోధకములు.

నీతిశతకములలో మాత్రము మన శతకవాఙ్మయము చాల వెనుక బడియున్నది. 'శ్రీ కృష్ణ నీతిశతక' మాకొఱత కొంతవఱకుఁ దీర్చునని యెంచెద. ఇందలి నీతులు సుబోధకములు. శైలి సులభము. భావములు నూతనములు. ఇప్పటి పరిస్థితుల కనుకూలములగు నీతులు, ఇప్పటి విద్యావిధానమున కనుకూలించు భావములుగల యీ శతకము వ్రాసిన గ్రంథకర్త ప్రయత్నము ప్రశంసనీయము.

కావున ప్రారంభ పాఠశాలలలో జదువు విద్యార్థులకు విద్యార్థినులకుఁ గూడ పఠన గ్రంథముగా నుండ నర్హము. ఇట్టి శతకములు ప్రారంభవిద్యకుఁ జాలవఱకు సహకారులుకాఁగలవు. విద్యాశాఖచే నీశతకము తగినమన్ననఁ బొందక పోదని నా విశ్వాసము.

నందిగామ రేంజి,
20—11—22.

సేపూరి లక్ష్మీనరసయ్య ఎం. ఏ.,
సబ్ అసిస్టెంటు ఇన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్సు.

విజ్ఞప్తి

మనదేశమునందు ప్రారంభ పాఠశాలలో బాలురుపఠించు నీతి పద్యపుస్తకముల నేకములుగలవుగాని, భూతప్రేతముల యందలి సత్యాసత్యములు, సర్వమానవసౌభ్రాతృత్వము, వేషభాషాదుల యందలి యణఁకువ, పరమతసహనము, సాత్త్వికమితాహారము, అహింస, స్త్రీస్వాతంత్ర్యము, దేశాభిమానము మొదలగు మహోత్కృష్టధర్మముల సూచించు బాలనీతిశతకములు మిగుల దక్కువగానున్నవి. అట్టికొఱంతదీర్చు నుద్దేశ్యముతో నీచిన్ని పొత్తమును వ్రాసితిని. ఇందునాయుద్దేశ్యమెంతవఱకు నెరవేరినదో పాఠకులు నిర్ణయింతురుగాక! ఈపుస్తకముగాంచి సంతోషించి పీఠికవ్రాసియిచ్చిన నాంగ్లేయ విద్యావిశారదులును భాషాభిమానులును నందిగామతాలూకా పాఠశాలల సబసిస్టెంటు యిన్‌స్పెక్టరుగారును నగు మహారాజరాజశ్రీ నేపూరి లక్ష్మీనరసయ్య యం. ఏ. గారికిని దీనిని పరిష్కరించినటువంటి బ్రహ్మశ్రీ శ్రీమాన్ శతావధానులు దూపాటి వెంకటరమణాచార్యులవారికిని, మఱియు నీపుస్తకమునకగు ముద్రణాది వ్యయమంతయు నొసంగిన గుంటూరుతాలూకా లాలుపురం గ్రామకాపురస్థులగు మహారాజరాజశ్రీ పెదమల్లు వెంకట్రామయ్యగారి కుమాళ్లు వెంకటప్పయ్య, కోటయ్య గార్లకును, కృతజ్ఞతాపూర్వక నమస్కారములు.

ఇట్లు విధేయుఁడు,

యేటుకూరు, 11—1—23.

గ్రంథకర్త,
యేటుకూరు సీతారామయ్య.

శ్రీ
కృష్ణనీతిశతకము.

రమణీ ప్రియనాథా!
సారసదళనేత్ర! భక్త ♦ జనహృద్వాసా!
భూరమణీ ప్రియనాథా!
కారుణ్య సుధాబ్ధి! మమ్ముఁ ♦ గావుము కృష్ణా!

కం॥ శ్రీపదవాసా! భక్తజ
నాపత్పాటవీ ద ♦ వానలమూర్తీ!
యాపదలు బాపి మాదగు
పాపములందోలి ప్రోవు ♦ పావనకృష్ణా! ౨

కం॥ శ్రీకర! జేజేదేవర!
ప్రాకట మాయావిదారి ♦ భక్తినిబద్ధా!
ఓ! కమనీయశుభాంగా!
పాకారి సురాదివినుత ♦ పదయుగ కృష్ణా! ౩

కం॥ శ్రీయాదవ కులభూషణ
మాయాతీతా! మునీంద్ర ♦ మాన్య పదాబ్జా
శ్రేయోదాయక ♦ వేఁడెద
మాయాగుణజాల! యింద్ర ♦ మానిత కృష్ణా! ౪

కం॥ శ్రీమానినీ మనోహర!
భూమివ్యోమాదిపంచ ♦ భూత నియంతా!
హేమాద్రి ధైర్య! లోక
క్షేమంకర! బ్రోవుమయ్య ♦ శ్రీవర! కృష్ణా! ౫

కం॥ అందమగు నీతిహారము
కందశతంబులనుసీదు ♦ కంధరముననో
కందర్పజనక! వేసెద
బృందావనచార! నీవు ♦ పూన్కిని కృష్ణా! ౬

కం॥ నిన్నే మదిజపియించుట
నిన్నే నేమమునభక్తి ♦ నిలిపెడు గుణముల్
మున్నెంతజేసి యుండిన
పున్నెంబున గల్గునయ్య ♦ పూర్తిగ కృష్ణా! ౭

కం॥ మందులు మాకులతోనే
చందమునఁ గుదురవట్టి ♦ సర్వరుజలకుఁ
విందును నీనామంబే
మందుగ భజియింప మాకు ♦ మందని కృష్ణా! ౮

కం॥ నినుభక్తిఁ గొల్చువారికి
మనమున సంకోచమేల ♦ మానుభవంబుల్
నినునమ్మి యున్నవారల
కనుమానంబేల పాప ♦ హరమగు కృష్ణా! ౯

కం॥ ఐశ్వర్యంబని యేటికి
శాశ్వతముగనీదుభజన ♦ సలిపిన నోలో
కేశ్వర! పాపవినాశన!
శాశ్వతసుఖమబ్బునట్లు ♦ సల్పుము కృష్ణా! ౧౦

కం॥ నినుభజియింపఁదలంపదు
ధనమో! ధనమో! యటంచుఁ ♦ దబ్బిబ్బుపడున్
మనమను మూర్ఖపుజంతువు
ఘనమాయాతీత! దానిఁ ♦ గాల్పుము. కృష్ణా! ౧౧

కం॥ హరి! దామోదర! అచ్యుత!
పరమేశ్వర! శర్వ! ఈశ! ♦ పంకజగర్భ!
నరసింహా! శంకరా! హర!
కరుణాకర! భక్తవరద! ♦ గావుము కృష్ణా! ౧౨

కం॥ ధరనాకువిద్యఁ జెప్పిన
పరతత్త్వజ్ఞానశాస్త్ర ♦ పారంగతుఁడౌ
గురుమూర్తి సుబ్బరాయుని
కరముల్ మదిఁగొల్తు ముక్తి ♦ కారణ కృష్ణా! ౧౩

కం॥ ధారుణితల్లినిఁదండ్రిని
తారకమంత్రంబునాకు ♦ దయచేసినయా
సూరినరసింహదేవుని
భూరిగుణుల్ గొల్తుమోక్ష ♦ భోగీ! కృష్ణా! ౧౪

కం॥ మించిన దయతోఁ సుత మా
కంచితముగబుద్ధిఁగఱపి ♦ యాపేక్షలతో
పెంచిన మాపెదతల్లికి
వంచిశిరము మ్రొక్కులిడెడి ♦ వాఁడను కృష్ణా! ౧౫

కం॥ బిడ్డలఁ గనవచ్చునుమఱి
యడ్డాలిడి పెంచవచ్చు ♦ నతిప్రేమముతోఁ
జెడ్డగుణంబులు జెందక
బిడ్డలఁటంచనఁగ వినుట ♦ పెద్దది కృష్ణా! ౧౬

కం॥ దానము ధర్మము నెఱుఁగని
మానవునకు సిరి లభింప ♦ మాన్యుండగునా
ఫేనముఁ గ్రక్కుచునుండిన
శ్వానము గజమనఁగఁదగునె ♦ జగతిని కృష్ణా! ౧౭

కం॥ బ్రతికిన నేమిఫలంబగు
మతిమాలిన పనులు జేసి ♦ మనుజుఁడననుచున్
హితమది యెఱుఁగక బ్రతుకఁడె
మతిమాలినయట్టి యడవి ♦ మనుజుఁడు కృష్ణా! ౧౮

కం॥ పగలును రాత్రియుఁబొట్టకు
వగతో వాపోవుచుండు ♦ వానిది బ్రతుకా?
తగనిన్నుగడియయైనను
వగతోఁ బ్రార్థింపముక్తి ♦ వానిది కృష్ణా! ౧౯

కం॥ మాటలు నేర్చినదానికిఁ
బాటవముగ నిన్నుఁదలఁప ♦ ఫలముమహాత్మా!
సూటిగఁ జూచెడు దానికి
మాటికి నిను జూచువాఁడె ♦ మాన్యుఁడు కృష్ణా! ౨౦

కం॥ చెనటికి బుద్ధులుఁజెప్పిన
వినఁజాలఁడు వాఁడుఁ బైగ ♦ వేసటఁగలుగున్
విను కుక్కతోఁకలాగినఁ
జను నే యావంక పైకఁ ♦ జంపదె? కృష్ణా! ౨౧

కం॥ పరులకుఁ జెప్పఁగవచ్చును
బారుగూరను తనదుపేరుఁ ♦ బొగడింపఁదగున్
బరులౌననంగ నడచుట
నరవినిఁ దనయూరఁ గీర్తి ♦ సాగదు కృష్ణా! ౨౨

కం॥ తనకాంత తెల్వియున్నను
ఘనమగు దేశోపకార ♦ కాంక్షణముండ్నన్
ధనమొకటి లేకయుండిన
జనులాతని మాటవెంటఁ ♦ జనుదురె? కృష్ణా! ౨౩

కం॥ పనిలేకఁ బరులయిండ్లకుఁ
జనఁగూడదు సుమ్మెవండు ♦ చనుచో లోకం
బనుమానించును పైగా
ఘనమగు కీర్తియును బోవుగద శ్రీకృష్ణా! ౨౪

కం॥ పాండితిలేని ద్విజుండును
దండింపగఁ జాలనట్టి ♦ ధరణీశ్వరుఁడున్
నిండుసిరిలేని వర్తక
మండలి వ్యర్థంబు లోక ♦ మానిత కృష్ణా! ౨౫

కం॥ చదివినసార్థకమున్నే
పదిలంబుగ వేదమెల్ల ♦ పదివేమారుల్
సదయాత నీవనియెల్లర
మదిలోఁ గనలేనిమొద్దు ♦ మానిసి కృష్ణా! ౨౬

కం॥ తనసరి మనుజుఁడు కులమున
తనకంటెను దక్కువనుచుఁ ♦ దలఁచెను వాఁడా
జనులకు గురువగు విప్రుం
డనఘా యిదియేటికాల ♦ మయ్యా? కృష్ణా! ౨౭

కం॥ పరకాంత వెంటబుద్ధిని
బరుగెత్తగఁ జేయరాదు ♦ పాపముపైగా
బెరవానిబోలె దనసతి
కరము ననహ్యాముగ వాని ♦ గాంచును కృష్ణా! ౨౮

కం॥ పరులకు సాడిజెప్పుట
పరులాడెడి సాడిచెవిని ♦ బడనిచ్చుటయో
దరిసైన ద్వేషమూనుట
పరమేశ్వరు భక్తిలేమి ♦ పాపము కృష్ణా! ౨౯

క॥ పేరొకటి వలయునంచును
భూరివిరాళంబులెల్ల ♦ భోగంబులకై
ధారాళంబుగఁ జేసిన
జేరదు సుమ్మీ ఫలము ♦ చెడు సిరి కృష్ణా! 3౦

క॥ సొమ్ములుగాన ధనమంతయు
వమ్మైచెడు దానలేమి ♦ వచ్చును పైగా
కమ్మలు మురుగులు మొదలగు
సొమ్ములు కాఁ జేతురయ్య ♦ చోరులు కృష్ణా! 3౧

క॥ జ్ఞానుల నడతలఁగని నను
మానముఁ దోఁచినను ముక్తి ♦ మార్గము చెడునా?
మానక వంకర టింకర
గా నడచెను నదులుబోవె ♦ కడలికి కృష్ణా! 3౨

క॥ పెద్దలయెడ వినయంబునుఁ
దద్దయుగురుభక్తి జ్ఞాన ♦ తత్పరతయుమేల్
విద్దెయెడ మిగులఁ దృష్ణయుఁ
గద్దని జనులనగ వినుటె ♦ గావలె కృష్ణా! 33

క॥ ఎంతలభియించు భోగము
లంతకె సంతృప్తిబొందు ♦ టదియే శుభమా
నెంతకు తృప్తిని బొందని
చింతకు శుభమెన్నఁడైనఁ ♦ జెందునె కృష్ణా! 3౪

క॥ తగవులలోనికిఁ బోవుట
మగవాఁడనటంచు సిగ్గు ♦ మఱచి తిరుగుటల్
తెగవాడుచుంట సభలను
పగలెప్పుడు మఱువకుంట ♦ పాపము కృష్ణా! ౩౫

క॥ పంతములాడుట గూడదు
సంతసమున బిల్వవలయు ♦ సర్వమనుజులన్
గొంతు తెగనున్న ననృతం
బింతయుఁ బల్కంగఁబోల ♦ దెన్నఁడు కృష్ణా! ౩౬

క॥ పరులను న్యూనతఁ బఱచెడు
పరువాక్యంబైన నేమి ♦ పార్థింతు రొకో?
పరుఁడొకఁడు నీచుఁడనుటలు
సరికాదది వేదమైన ♦ స్వామీ! కృష్ణా! ౩౭

క॥ స్వార్జితము సుఖము నిడు పూ
ర్వార్జితవిత్తంబు కొంత ♦ వఱకు సుఖంబౌ
నార్జింప పరుఁడెవఁడో
వర్జింపక తినెడు వాఁడు వ్యర్థుఁడు కృష్ణా! ౩౮

క॥ చదువులు పూర్తిగఁ జదువక
పదుగురిలోఁ జర్చఁ జేయఁ ♦ బాలుపడినచోఁ
బదుగురు నిందింతురు సుమి
తుది మొదలేమియును మదికిఁ ♦ దోఁచదు కృష్ణా! ౩౯

కం॥ కల్లలుబల్కుటతప్పౌ
నల్లరిగానున్న చోటి ♦ కఱుగుటతప్పౌఁ
దల్లులవలెపరవనితల
నుల్లమునదలంచుటొప్పు ♦ నో శ్రీకృష్ణా! ౪౦

కం॥ పగలుపరుండుటకూడదు
పగమునిశిని దాటకుండ ♦ శయనింపదగున్
తెగనీల్గి యావలించుట
తెగదినుటలు రుచియటంచుఁ ♦ తెగులే కృష్ణా! ౪౧

కం॥ ప్రతివానిని కలహించుట
ప్రతిమాటకుఁ గోపపడుట ♦ పదిపదిమారుల్
సుతునైనదూలనాడుట
మతిమంతులమాటగాదు ♦ మాధవ! కృష్ణా! ౪౨

కం॥ భీమబలుఁడైనగానీ
భూమిని పాలించురాజ ♦ భోగియొగానీ
భామస్వకీయమొగాని
క్షేమమె? ప్రతిదినముక్రీడ ♦ సేయుట కృష్ణా! ౪౩

కం॥ వీర్యంబుసెడకయుండిన
శౌర్యంబున వానిసాటి ♦ చాలదు పులియున్
వీర్యంబుఁజెడినమనుజుల
శౌర్యాదులుఁ బోవుననుట ♦ సత్యము కృష్ణా! ౪౪

కం॥ ఆఁకలికెంతగవలయును
చేకానిభుజియింప వాని ♦ జెందునుసుఖముల్
మేఁకవలెమొపుకునమలిన
నాఁకలినశియించు పైగ ♦ నాపద కృష్ణా! ౪౫

కం॥ మానవపదమునకర్థము
జ్ఞానముఁగలజీవమనిరి ♦ జ్ఞానులుగానన్
మానవుఁడననుచుఁ దలఁచిన
బూనికసుజ్ఞానియగుట ♦ ముఖ్యము కృష్ణా! ౪౬

కం॥ చీట్లాడసిగ్గుబోవును
పోట్లాటయువచ్చు డబ్బు ♦ పోవును పైగా
కాట్లాడుకుక్కలందురు
చీట్లాడెడువారిఁజేరఁ ♦ జేటే! కృష్ణా! ౪౭

కం॥ క్రమముగఁ జుట్టలుద్రాగుట
భ్రమపడిపీల్చుటయుపొడుము ♦ పాడుగుణంబుల్
నమలినవక్కలురోగము
తమలముఁబ్రతిదినముసేయఁ ♦ దప్పే! కృష్ణా! ౪౮

కం॥ కేరుచుజూదములాడకు
చోరులతోనెందుఁబొత్తు ♦ చేరగూడదువే
మాగులువట్టెడుకొన నె
వ్వారలు నమ్మదురు త్రాగు♦వారల కృష్ణా! ౪౯

కం॥ కాయల, దుంపల, తోనే
కాయము పోషించుటొప్పుఁ ♦ గావున మనుజుల్
హేయము మాంసము దినుటలు
చేయఁగరాదెట్టిహింస ♦ జీవికి కృష్ణా! ౫౦

కం॥ తప్పనిసరియైనను మఱి
ముప్పంతగ వచ్చి తన్ను ♦ ముంపఁగనున్నఁ
గుప్పున సిరిరానున్నను
నప్పన్నడుఁ జేయఁగూడ ♦ దాపద కృష్ణా! ౫౧

కం॥ పతితోడిదె లోకంబని
సతులకు బోధించు టొకటె ♦ చాలదు పైగా,
పతి తోడిదెలోకంబని
పతులకు బోధింపకున్నఁ ♦ బాపము కృష్ణా! ౫౨

కం॥ దొడ్డసిరి యున్నగానీ
గడ్డము శ్వేత్రైన వయసు • కాయమె గానీ
బిడ్డ యొకఁ డున్నపిమ్మట
చెడ్డసుమీ మఱలపెండ్లిఁ • జేతలు కృష్ణా! ౫౩

కం॥ గట్టిగ సిరిశాశ్వతమని
పట్టుక వ్రేలాడఁ రాదు • పలువురు నొకలై
బిట్టుగ గాచిన దక్కదు
నష్టంబను పుట్టించు • నమ్ముము కృష్ణా! ౫౪

కం॥ వేకువ నిద్దుర లేచుట
చీకటితో స్నాన మెపుడుఁ • జేయుటలాపై
నీకేశ్వరుఁ బ్రార్థించుట
నాకాధిపుఁ జేయుసుమ్ము • నాథా! కృష్ణా! ౫౫

కం॥ పగవాని విందుగుడుచుట
మగనాలిని గాంచి నవ్వ • మాటాడుటయున్
దెగుదాకను బిగియించుట
పగగూర్చునుగాన మాన • వలయును కృష్ణా! ౫౬

కం॥ చకచకలాడుచు నడచుట
పకపకమని నవ్వుచుంట • పదుగురిలో నన్
తికమకమాటలు జెప్పుట
మొకసక్కము లాడగూడ • దెన్నడు కృష్ణా! ౫౭

కం॥ నడివీధి నీల్గినడచుట
పడయాడ్చుట గోచిచెంగు • బాజారులలో
నడయాడుట పనిలేకను
చెడుకీర్తన బాడుచుంట • చెడుగే కృష్ణా! ౫౮

కం॥ మితముగ సంభాషించుట
మితమగు స్నేహంబు మఱియు ♦ మితమగు వ్రయముల్
మితముగ భుజియించుటయును
మితమన్నట హితముసుమ్ము ♦ మేదిని కృష్ణా! ౫౯

కం॥ కార్యాలోచనసేయక
కార్యముఁ జేయంగముందు ♦ గడగకు పనిలో
చౌర్యముఁ జేసెడువారల
కార్యంబులనుంచు టది య♦కార్యము, కృష్ణా! ౬౦

కం॥ వాడుకమాటలు నమ్ముట
చేడెలపై వేయుచుంట ♦ చెడువాడుకల్
యీడుసరిగాని కన్నియ
తోడను పరిణయముగొప్ప ♦ దోషము కృష్ణా! ౬౧

కం॥ సంగీతము, సాహిత్యము
బంగారంబైనమాత్ర ♦ భావయుబాలుల్
పొంగారు రాజభాషే
సంగతినో వైద్యవిద్యఁ ♦ జదువుము కృష్ణా! ౬౨

కం॥ తల్లియెడ భక్తిసరియే
పిల్లలుగానున్న తమ్ము ♦ పెంచినవారల్
కల్లనిజమెల్ల చెల్పిన
యెల్లరఁదల్లులని భక్తి ♦ యెంచుము కృష్ణా! ౬౩

కం॥ సిరిపోయిన సమయంబున
ధరలో నెవ్వారువాని ♦ దలవరు సుమ్మీ!
సరి, రాత్రి బోవఁజంద్రుని
నరులేక్రియజూతురయ్య ♦ నాథా! కృష్ణా! ౬౪

కం॥ ఎత్తుకదినియెదువానికి
పొత్తుగ సంపదలుగలుగ ♦ నాగుని భువిపైఁ
దొత్తుకుఁ బెత్తనమిచ్చిన
ముత్తదె తనముగనినైన ♦ మోమున కృష్ణా! ౬౫

కం॥ చెనటిని యింటికిఁ జేర్చినఁ
దనవారల నైనఁగాలఁ ♦ దన్నును సుమ్మీ!
పెనుపాముఁ బట్టి పెంచినఁ
గనుపించిన వారినెల్లఁ ♦ గఱవదె? కృష్ణా! ౬౬

కం॥ దుష్టులసాయము విడనగుఁ
గష్టంబేలాటిదైన ♦ గలిగినగానీ
స్పష్టముగ వారు మఱల ని
కృష్టముఁ జేయింప బ్రోత్స ♦ హింతురు కృష్ణా! ౬౭

కం॥ క్రొత్తగ వచ్చిననీరును,
నిత్తడి సొమ్ములును గుణ ప ♦ హీనుని స్నేహం
బుత్తరువు లేని నౌకరి
చెత్తను నిలుగప్పికొనుట ♦ చెడుగే! కృష్ణా! ౬౮

కం॥ కొండంత యాస్తియున్నను
రండీయని రాజులనెడు ♦ రాఁబడియున్నన్
బెండువడఁ జేయునిది న
మ్ముండీ! యప్పింతయైన ♦ ముద్దుల కృష్ణా! ౬౯

కం॥ మెండు దరిద్రపు రండకు
నిండుగ నొక పూటకున్న ♦ నేల నడచునా?
దండిగఁ బెట్టిన శ్వానము
కుండల పసికట్టదొకొ ♦ కూర్చొని కృష్ణా! ౭౦

కం॥ పండుగ పబ్బంబైనను
మెండుగ దినసేర్తు రొక్క • మేదిని లోభుల్
నిండుగ వండినగానీ
గుండిగ దినసేర్చునయ్యా • గుప్పెడు? కృష్ణా! ౨౧

కం॥ చాకలివానికి జలుబును,
జోగాను దొంగలకు నెండుఁ • జీకటి భయముల్
మేకకుఁ జేదును, మూర్ఖపు
మూఁకకు జ్ఞానంబులేదు • ముద్దుల కృష్ణా! ౨౨

కం॥ చేపలకుఁ జలియు గొఱ్ఱల
కాపరి కాకనాఁటికైనఁ • గాల్నడ భయముల్
తాపము కమ్మరికిని సం
తాపము హంతకునకున్న? ధరలో కృష్ణా! ౨౩

కం॥ పేడకు దుర్వాసనయును
చీడకు చింతయును మురికి • చేతులుబూయల్
గోడకు కోపము చదువని
మోడుకు జ్ఞానంబులేదు • మోహన కృష్ణా! ౨౪

కం॥ గాడిదకు గంధమేటికి
బూడిదయేవలయునుమ్ము • పొర్లాడుటకున్
జూడు; గుణులేలశుంఠకుఁ
బాడగుటకు వలయునుమ్ము • పాపులు కృష్ణా! ౨౫

కం॥ అత్తిల్లుఁజేరి బ్రతుకుట
నత్తినభాండమునజాఱు • నేల నడచుటల్
పెత్తనము పడుచు జేయుట
గిత్తల బండియును గొప్ప • కీడే! కృష్ణా! ౨౬

కం॥ సొమ్ములు, చీరెలు, రవికెలు,
దెమ్మని ప్రాణంబులెపుడు ♦ దీయ పడంతులో
కమ్మమ్మడి సిరి కైమానం
బమ్మేదు వెలయాండ్రవంశే ♦ మనరా? కృష్ణా! ౭౭

కం॥ తప్పాకటీయున్న నాథుని
నప్పుడె తననేర్పువలన ♦ నాపుటతగుగా
కెప్పుడు సాధించుచుండుద
తెప్పటికిని లేనికాంత ♦ లేటికి? కృష్ణా! ౭౮

కం॥ ధనతృష్ణ లేమి, యోరిమి,
వినయము పతిపైని ప్రేమ ♦ విద్యాధనముం,
ఘనశాంతము రూపముగల
వనితలు దొరకుటలదెంత ♦ వారికి కృష్ణా! ౭౯

కం॥ అనుకూలమైన భార్యయుఁ,
దనభార్యను గౌరవించు ద ♦ జ్ఞుండు విభుండున్,
వినుసీభక్తియు, సిరి, సుతు,
లనయము గనుగొన్న పాప ♦ హరమే! కృష్ణా! ౮౦

కం॥ ఘనమగు ధర్మముగల్గిన
ధనమును ధనమంద్రుఁ బైగ ♦ ధర్మమనందగున్
దనుదనకితరులకొసఁగని
ధనమది యొంధనము గాల్చుఁ ♦ దననే కృష్ణా! ౮౧

కం॥ తనమదిదోషముగల్గిన
దనకందఱు యందుఁ గూడఁ ♦ దప్పే దోఁచున్
దనకనులఁ బసరుగప్పిన
గనుపడుగద యెల్ల పసరు ♦ గాఁగను కృష్ణా! ౮౨

కం॥ భూతము ప్రేతములంచును
ఘాతుక కార్యములు జేయు ♦ కాపురుషులదు
ర్నీతముల నమ్మఁగూడదు
పాతకులవ్వారు మోస ♦ పఱతురు కృష్ణా! ౭౩

కం॥ మొగమున గుంకుమ బొట్టులు,
తెగ బారేఁడు జన పుత్రాల్లు ♦ తీర్థపుఁ జెంబుల్
సిగ కొక తాయెతు జుట్టెడు
వగ లేడ్పుల వారి నమ్మ ♦ వచ్చునె? కృష్ణా! ౭౪

కం॥ దేవర దయ్యములంచును
గావరమున దిరుగునట్టి ♦ కాంతల మాటల్
కేవలము బూటకంబులు
గావున వాగలను తప్పు ♦ గాంచుట కృష్ణా! ౭౫

కం॥ చెట్టుకుఁ బుట్టకుఁ గనుపడు
గుట్టలకును మ్రొక్క రాదు ♦ గూర్పొని మనుజుల్
పుట్టలఁ గల పాములకుం
గట్టా పాలిడుట వెఱ్ఱి ♦ కార్యము కృష్ణా ౭౬

కం॥ సోదియని చెప్పి యింటను
బాధలు గలవంచు వాని ♦ బట్టెదమంచున్
వాదముఁ జేతురు దుష్టులు
కాదు సుమీ వారి నమ్మ ♦ కష్టము. కృష్ణా! ౭౭

కం॥ గుగ్గిలపుఁ బొగను బీల్చుచు
సిగ్గేమియు లేక వీధి ♦ చిందాడెడు నా
మొగ్గుల మారి పకీరుల
దగ్గర కూర్చుండ రాదు ♦ ధరణిని కృష్ణా! ౭౮

కం॥ దండ నొక రాగికడియము
బండారును వేఁపమండ ♦ పళ్లెము చేర్చన్
దండిగఁ బట్టుక తిరిగెడు
ముండల కిడరాదు ముష్టి ♦ ముద్దుల కృష్ణా! ౧౯

కం॥ బ్రాహ్మణులమంచు మాకిడ
బ్రహ్మార్పణమనుచుఁ బల్కి ♦ పనిమాలిన యా
బ్రాహ్మణుల కీయఁగూడదు
బ్రాహ్మణుఁడన జ్ఞాని, దేశ ♦ భక్తుఁడు కృష్ణా! ౨౦

కం॥ వెక్కసపు జాతివానికి
నిక్కము సిరిగల్గ దినగ నేరఁడు సుమ్మీ
కుక్కకు ఘృతకుంభంబది
చిక్కినచోఁ దక్కఁగలదె ♦ చెదరక? కృష్ణా! ౨౧

కం॥ శీలము, విద్యయు, సంపద
మేలగు నార్జనము, పరులు ♦ మెచ్చుగుణములున్
కాలము నెఱిఁగి మెలంగెడు
బాలునకీయంగనగును ♦ బాలను కృష్ణా! ౨౨

కం॥ వెలుపలకు మంచివర్తన
గలనరువలె గానుపించు ♦ కపటులతోడన్
దొలఁగుము స్నేహము, ♦ చెలిమిని
మెలఁగినచోఁ జింత బొరయు ♦ మేదిని కృష్ణా! ౨౩

కం॥ బాలుర, వృద్ధుల, ప్రేకటి
వాలకములు గల్గినట్టి ♦ వనితల, బరువుల్
సోలుచు మోసెడు వారల
జాలిమెయిన్ దారితొలఁగి ♦ చననగు కృష్ణా! ౨౪

కం॥ చెట్టెక్కుట, యేఱీదుట,
గుట్టుగ కార్యములుఁ జేయు • గుణముల్ ఘనమౌ
బెట్టు జెడనట్టివర్తన
పట్టువడఁగ జేయుమమ్మ! కృ • పాళూ! కృష్ణా! ౯౫

కం॥ పీఁకగల వఱకు నడచుట,
వేకువ పాఠముల వల్లె • వేయుటయును, చే
రాకలికిఁ దాళగల్గుట,
పాకముఁ జేయుటలు నేర్వ • వలయును కృష్ణా! ౯౬

కం॥ ఉపవాసముండఁగాఁ దగు
నపచారములెల్లఁ బోవు • హరి దలఁపఁదగున్
కపటపువర్తన చేటగు
నపయశమును గూర్చు బొంకు • లాడిన కృష్ణా! ౯౭

కం॥ అన్ని మతంబులయందును
బన్నగ లక్ష్యంబదొకటె • బ్రహ్మమగుటచే
నెన్నఁడుఁ బరమత మందున
నెన్నగరాదెట్టి దోష • మేనియు కృష్ణా! ౯౮

కం॥ తనదేహ దేశవృద్ధుల
మనమున జింతించు టొప్పు • మనుజుఁడు గాన్;
పిదప పరదేహము, దేశం
బునుగాంచి యసూయఁజెంద • బోలదు కృష్ణా! ౯౯

కం॥ దేశచరిత్రలు పూర్వపు
దేశౌన్నత్యంబు మఱియు • ధీరుల చరితల్
దేశాభివృద్ధిఁ గోరిన
దేశస్త్రీలెఱుగవలయు • దేవా! కృష్ణా! ౧౦౦

కం॥ అప్పుగొని తినుటయును మఱి
యెప్పుడు రోగంబుతోడ • నేడ్పుట యడవిం
జెప్పులు లేకయె నడచుట
ముప్పునుబిలా మూఁడుకనుల • మూర్తికి కృష్ణా! ౧౦౧

కం॥ బాడుగ యిల్లదియిల్లా?
కూడగునా కూటికుండ • కోకిన? సతిగా
పాడువెలకాంత? పెంపుడు
వాఁడా తన్నుద్ధరించు • బాలుఁడు? కృష్ణా! ౧౦౨

కం॥ అంతయుఁ బోవును తమతమ
పంతములవి పోఁడిపోయి • పడిపోదురు నూ
చింతమది హెచ్చు నష్ట మ
దెంత్రైనను దిచ్చుకేప్పు • దేగిన కృష్ణా! ౧౦౩

కం॥ చెప్పితి నీదయ శతకము
తప్పొండ్లో మేము నన్ను • ధర సుకవులు నీ
చెప్పిన చొప్పున జెప్పితి
తప్పొ యొప్పొ యెఱుంగఁ • దండ్రీ! కృష్ణా! ౧౦౪

కం॥ భారద్వాజస గోత్రుఁడ
సారముగల యారువేల • సద్వంశజుఁడం
బేరేలగాని నీదయ
గోరితి నీహారమంది • కొనుమా! కృష్ణా! ౧౦౫

కం॥ పరమమునీంద్ర సుపూజిత
చరణా! దేవాదిహృదయ • సారసమిత్రా!
హరి! ప్రకృతి ప్రియరమణా!
సురమాన్యా! దేవదేవ! • శోభన కృష్ణా! ౧౦౬

కం॥ వరజనహృదయనివాసా!
పరతత్త్వవిచార మాని • పావనహృదయాం
బురుహాంతర చరభృంగా!
పరమదయాకార! పతిత • పావన కృష్ణా! ౧౦౭

కం॥ ఘనయాదవకులపావన!
ముని మానసఘనచకోర • పుంజ శశాంకా!
వనమాలి! భక్తవరదా!
ఘనగీతామృతసుభాండ • కర్తా! కృష్ణా!!! ౧౦౮

శ్రీ కృష్ణార్పణమస్తు.

[illegible] డా. ఎం. [illegible] రావు గారు [illegible]
తెలుగు పండితులు, శ్రీ [illegible] విద్యాలయం
వారు
మహారాజశ్రీ [illegible] రామయగారు

కం॥ తెలుపంపు: చేసియుంటి
త్రిల మల్లెలలోని మెదుగు తీసి బహుళం బూ
వుల మార్దవంబు ద్రవ్యము
గల సత్కవనంబునందు: గలదు కవీంద్రా!

సీ॥ వసుచరిత్రాది కృతిశ్రేష్ఠ దివ్యవాక్యధర్మములన్ని తా నెరిగి
ధరణిని చెల్వుగా గని భావనిత రసమంత్రము
కరముగ కృష్ణకథ లెంతొ కల్పన చేసినావు
స్థిరతర ధర్మ వాఙ్మయము చెల్వుగ [illegible] సత్కవి

కం॥ కల కలకంబులలో నా
కల రసమున్నచోని భావ గాంభీర్య మునా
దలచిన [illegible]
కలవిధమున సిదగు కల కవి రామకవీ!

శ్రీసీతారామవియోగము

1 నాటకములయందు ఎక్కువగా పాటలు స్వాభావికములా? వచనమా?

2 పద్యము లేసందర్భమున నుండవచ్చును?

3 రామాయణకాలమందలి సాంఘికాచారా మెట్టిది?

4 ఆ కాలమందలి స్త్రీల కెట్టి స్వాతంత్ర్యము గలదు?

5 శ్రీరాముండు, తప మొనరించుచున్న శూద్రతపసిని జంపెనా?

మొదలగు ననేకసంశయములకు సమాధాన మీ నాటకమందుఁ గలదు. సుప్రసిద్ధులగు శేషాద్రిరమణకవుల పీఠికయు, విఖ్యాతపండితకవులగు మహారాజ రాజశ్రీ రాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దర్ జమీందార్లవారి సదభిప్రాయములు గలిగి, ఇంగ్లీషు గ్లేజు కాగితముమీద చక్కగా ముద్రింపబడిన 80 పేజీల గ్రంథము. వెల రు ౦—౧౨—౦

శ్రీ రామచంద్ర శతకము

ఇట్టి శతక మాంధ్రలోకమున కింతవరకు వెలువడి యుండలేదు. సాంఘిక, రాజకీయ, నైతిక మగినసమస్య లెల్ల నిందు చక్కగా వివరింపబడినవి. మాల మాదిగలన్నను, రజస్వలావివాహములన్నను, కమ్మకాపు యజ్ఞోపవీతములు ధరించుచున్నారన్నను, స్త్రీస్వాతంత్ర్యమన్నను 'ఉలికి'పడువారల కీశతకము గతుకరమువంటిది వెల రు ౦—౪—౦

శ్రీకృష్ణ నీతిశతకము

బాలబాలికల యుపయోగము నిమిత్తముపనిత్యధర్మములు మనమున నుంచుకొని వ్రాయబడిన కందపద్యములు సమస్తమతములవారును పఠింపదగి నవి. "అభినవ సుమతీశతక"మని పండితులు ధారాళముగా జెప్పుచున్నారు.

వెల రు ౦—౨—౦

కర్త:

యేటుకూరు సీతారామయ్య,

యేటుకూరు, గుంటూరుజిల్లా.

శ్రీకృష్ణనీలాద్రిశతకము

13495